585) ఆహిరి

ప॥ నీయంతవారు గారు నిండుసామర్థ్యము లేదు । యీయహంకారపుముక్తియీడేరీనా తమకు ॥

చ॥ నీసేవలే సేసి నీకృప రక్షించగాను । ఆసల బొందేముక్తి అదిచాలక ।

****************************************************************************************************



****************************************************************************************************

నీసరివారలై నీవే తామనుకొని । యీసుల బొందేముక్తియీడేరీనా తమకు ॥

చ॥ పొంచిన రాక్షసులెల్ల పూర్వదేవతలమంతా । యెంచుకపెట్టినమద మీగర్వము ।
అచల గర్మమే సేసేరాయాదేవతల గూర్చి । ఇంచుకంతలోనే ముక్తియీడేరీనా తమకు ॥

చ॥ హరిలాంఛనపుభక్తికందుకు నొదబడరు । సరి రోగికి బథ్యము చవిగానట్టు ।
గరిమ శ్రీవేంకటేశు జ్ఞానమననివారికి । యెరవులనే ముక్తియీడేరీనా తమకు ॥